**2 వ పాఠము**

How to Know the Bible

**కంఠత వాక్యము** : 2 తిమోతి 2 : 15 : దేవుని ఎదుట యోగ్యునిగాను సిగ్గుపడనక్కరలేని పనివానిగాను సత్యవాక్యమును సరిగా ఉపదేశించువానిగాను నిన్ను నీవే దేవునికి కనపరచుకొనుటకు జాగ్రత్తపడుము.

లేఖనములు నేర్చుకొనుట మరియు జీవితమునకు అన్వయించుకొనుట ప్రతి క్రైస్తవుడు తెలుసుకొనవలెను. ఈ పాఠ్యభాగము 5 విధానముల ద్వారా పరిశుద్ధ గ్రంధమును స్వంతం చేసుకొనుటను గూర్చి తెలియజేయును.: 1 వినుట 2 చదువుట 3 అభ్యాసము చేయుట 4 కంఠస్థము చేయుట మరియు 5 ధ్యానించుట.

ఒక వ్యక్తి పరిశుద్ధ గ్రంధమును వినుట వలన, చదువుట వలన, అభ్యాసము చేయుట వలన, కంఠస్థము చేయుటవలన మరియు ధ్యానించుట వలన సత్యమును దృఢముగా అర్థము చేసికొనవచ్చును. అప్పుడు, సదరు సత్యము వాని జీవితములో అంతర్భాగమగును. ఏదైనా వస్తువును దృఢముగా పట్టుకొనుటకు చేతిలోని 5 వ్రేళ్ళు ఎంత అవసరమో వాక్యమును వినుట, చదువుట, అభ్యాసము చేయుట, కంఠస్థ ము చేయుట మరియు ధ్యానించుట అనునవి దేవుని మాటలు అర్థముచేసికొనుటకు అంతే అవసరము.

* లేఖనములను వినుట:

వినుట వలన విశ్వాసము కలుగును; వినుట క్రీస్తునుగూర్చిన మాట వలన కలుగును ( రోమా 10 :17 )

* లేఖనములను అభ్యాసము చేయుట :

సమయము సమీపించినది గనుక ఈ ప్రవచన వాక్యములు చదువువాడును, వాటిని విని ఇందులో వ్రాయబడిన సంగతులను గైకొనువారును ధన్యులు ( 1 : 3 )

* వాక్యమును కంఠస్థము చేయుట :

యవ్వనస్థులు దేనిచేత తమ నడతను శుద్ధిపరచుకొందురు? నీ వాక్యమునుబట్టి దానిని జాగ్రత్తగా చూచుకొనుట చేతనే గదా?

నా పూర్ణ హృదయముతో నిన్ను వెదకియున్నాను నన్ను నీ ఆజ్ఞలను విడిచి తిరుగనియ్యకుము. నీ ఎదుట నేను పాపము చేయకుండునట్లు నా హృదయములో నీ వాక్యమును ఉంచుకొనియున్నాను ( కీర్తన 119 : 9 - 11 )

* వాక్యమును ధ్యానించుట:

యెహావా ధర్మశాస్త్రమును ఆనందించుచు దివారాత్రము దానిని ధ్యానించువాడు ధన్యుడు. అతడు నీటి కాలువల యోరను నాటబడినదై ఆకు వాడక తన కాలమందు ఫలమిచ్చు చెట్టువలెనుండును. అతడు చేయునదంతయు సఫలమగును ( కీర్తన 1 : 2 - 3 )

**I. వాక్యము ఎందుకు తెలుసుకొనవలెను ?**

దేవుని వాక్యము చదువుటకు గల 5 కారణములు :

* 2 తిమోతి 2 : 15
* 1 పేతురు 2 : 2
* కీర్తన 119 : 11
* కీర్తన 119 : 38
* కీర్తన 119 : 105

దేవుని వాక్యము మన జీవితములో అన్ని పరిస్థితులకు చాలినది గనుక దానిని మనము అధ్యయనం చేయవలెను. " దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పు దిద్దుటకును, నీతియందు శిక్ష చేయుటకును ప్రయోజయకరమైయున్నది." ( 2 తిమోతి 3 :16 )

**II వాక్యము తెలిసికొనుట ఎలా ?**

A వాక్యమును వినవలెను :

" వినుట వలన విశ్వాసము కలుగును. వినుట క్రీస్తును గూర్చిన మాట వలన కలుగును." ( రోమా 10 : 17 )

1 ఎవరు ధన్యులగుదురని యేసు చెప్పెను ? ( లూకా 11 :28 )______________________

______________________

2 దేవుని వాక్యమును ప్రకటించువారు ( బోధకులు ) ఏమి చేయవలెను ? ( నెహెమ్యా 8 : 7 - 8 )

______________________

B వాక్యమును చదువ వలెను :

సమయము సమీపించినది గనుక ఈ ప్రవచన వాక్యములు చదువువాడును, వాటిని విని ఇందులో బ్రయబడిన సంగతులను గైకొనువారును ధన్యులు ( ప్రకటన 1 : 3 )

1 ప్రకటన 1 : 3 ను మీ మాటలలో వ్రాయుము ______________________

______________________

2 ఏ విషయములలో జాగ్రత్తగా ఉండవలెనని తిమోతి కి పౌలు చెప్పుచున్నాడు ( 1 తిమోతి 4 : 13 )?

______________________

C వాక్యమును అభ్యాసము చేయవలెను :

పౌలు థెస్సలొనీకలో వాక్యోపదేశము చేసిన తరువాత బెరయ లోని యూదులకు సువార్త ప్రకటించుచుండెను. థెస్సలొనీకలోని వారికంటె బెరయలోని యూదులు ఘనులైయుండిరని పౌలు గ్రహించెను. ఎందుకనగా వారు ప్రతిదినమును లేఖనములను పరిశోధించుచు ఉండిరి ( అపో కా 17 : 11 )

వాక్యమును అభ్యసించు పద్ధతి:

1 దేవుని వాక్యము గ్రహించునపుడు బెరయవారు ఏ 2 విశిష్ట గుణములు ప్రదర్శించారు?

______________________

______________________

2 జ్ఞానమును, వివేకమును అభ్యసించునప్పుడు ఈ విధముగా వెదకవలెను ( సామెతలు 2 : 4 )?

______________________

పరిశుద్ధ గ్రంధమును అభ్యసించుట సాధారణముగా దానిని చదువుట మాత్రమే కాదు. వాక్యమును జాగ్రత్తగా పరిశీలించుట, అర్థం చేసుకొనుట, మరియు జీవితమునకు అన్వయించుకొనుటను అభ్యాసము అందురు.

D కంఠస్థం చేయుట:

యవ్వనస్థులు దేనిచేత తమ నడతను శుద్ధిపరచుకొందురు? నీ వాక్యమునుబట్టి దానిని జాగ్రత్తగా చూచుకొనుట చేతనే గదా? నీ ఎదుట నేను పాపము చేయకుండునట్లు నా హృదయములో నీ వాక్యము ఉంచుకొనియున్నాను. ( కీర్తన 119 : 9 -11 )

1 వాక్యమును ఏ విధముగా జ్ఞాపకముంచుకొనవలెనని దేవుడు ఇశ్రాయేలీయులకు ఏమని ఆజ్ఞ ఇచ్చెను ?

A ద్వితీయోప 11 : 18 a ______________________

B ద్వితీయోప 11 : 19 ______________________

2 మత్తయి 4 : 4 , 7 , 10 చదువుము.

A మూడు మార్లు సాతానును ఎదుర్కొన్నప్పుడు యేసు శోధనను అధిగమించుటకు ఏమి చేసెను ?

---

B  నీ జీవితములో శోధనలు ఎదుర్కొనుటకు నీవు ఏమి చేయవలెను ?

---

3  కీర్తన 40 : 8 నీ మాటలలో వ్రాయుము ______________________________

---

E వాక్యమును ధ్యానించుట:
కీర్తన 1 : 1 -3  దుష్టుల ఆలోచన చొప్పున నడువక పాపుల మార్గమున నడువక అపహాసకులు కూర్చుండుచోటను కూర్చుండక యెహోవా ధర్మశాస్త్రము నందు ఆనందించుచు దివారాత్రము దానిని ధ్యానించువాడు ధన్యుడు. అతడు నీటి కాలువల యోరను నాటబడినదై ఆకు వాడక తన కాలమందు ఫలమిచ్చు చెట్టువలె నుండును. అతడు చేయునదంతయు సఫలమగును.
వాక్యమును అర్థముల చేసుకొని జీవితమునకు అన్వయించుకొనుటకు ప్రార్థనపూర్వకముగా యోచించుటయే ధ్యానము. దేవుని చిత్తానుసారముగా జీవించవలెనన్న దృఢ సంకల్పంతో ప్రార్థనపూర్వకముగా వాక్యమును చదువ వలెను.
1 లేఖనముల ధ్యానము ఏ విధముగా చేయవలెను ?
* వాక్యము  వినవలెను
* వాక్యము చదువవలెను
* ధ్యానించబోవు వాక్యమును గూర్చి ప్రార్థించవలెను
* కంఠస్థం చేసిన వాక్యమును గూర్చి ప్రార్థించవలెను
2 వాక్యధ్యానము వలన కలుగు ప్రయోజనమేమి ( యెహోషువ 1 : 8 )?

---

3 దేవుని వాక్యము మన మాటలను, క్రియలను ఏ విధముగా ప్రభావితము చేయును (లూకా 6 : 45 )?

---

4 దేవుని వాక్యము జాగ్రత్తగా నేర్చుకొనుటయే కాక దానిని అర్థము చేసికొనుటకు ఏమి చేయవలెను ( కీర్తన 119 : 73 , 125 )

---

**III వాక్యభ్యాస విధానము :**

A మొదటి మెట్టు : సిద్ధపడుట :
1  లేఖనములను అభ్యసించుటకు ముందు మనము ఏమి చేయవలెను ( I పేతురు 2 : 1 -2 )

---

2 దేవుని వాక్యమును అభ్యసించుటకు ముందు ఏమని ప్రార్థించవలెను ( కొలస్సి 1 : 9 - 10 )

---

B రెండవ మెట్టు : పరిశీలించుట :
అధ్యానము చేయు వాక్యభాగములో చూడవలసిన అంశములు :
1 ఎవరు, ఏమిటి, ఎక్కడ, ఎప్పుడు, అను ప్రశ్నలకు జవాబు తెలుసుకొనవలెను.

2 వాక్యభాగములో ఈ క్రింది విషయములను గ్రహించవలెను:

A ముఖ్యమైన మాటలు

B ముఖ్యమైన విషయములు ( వ్యక్తులు, అంశములు )

C ఆజ్ఞలు ( ప్రాముఖ్యముగా ' క్రియలు' )

D హెచ్చరికలు

E పదే పదే వాడబడిన మాటలు, పదములు

F తరతమ్యము తెలుపు విషయములు ( పోలిక గల విషయములు / వ్యత్యాసముగల విషయములు )

G ప్రశ్నలు, వాటి జవాబులు

H అసాధారణ, ఊహించని సంగతులు